28-03-2025
శుక్రవారం
మల్కాజిగిరి

JAYABHERIDAILY.COM

ప్రభాత **జయభేరి**

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 188 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి




# ఆసియాలోనే తొలిసారిగా వర్టికల్ లిఫ్ట్‌ను వంతెనను నిర్మించిన రైల్వేశాఖ

- ఏప్రిల్ 6న పంబన్ కొత్త రైల్వే వంతెనను ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- భారత ప్రధాన భూభాగంతో రామేశ్వరం దీప్వాన్ని కలుపనున్న వంతెన

**జయభేరి, న్యూ డిల్లీ మార్చి 27:** పంబన్ కొత్త రైల్వే వంతెన త్వరలోనే అందు బాటులోకి రానున్నది. ఏప్రిల్ 6న రామనవమి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులో పర్యటించనున్నదారు. ఈ సందర్భంగా వంతెనను జాతికి అంకితం చేయనున్నారు. రైల్వే వంతెనను ప్రారంభించి రామేశ్వరం రామనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. 2.5 కిలోమీటర్ల పొడవైన ఈ పంబన్ వంతెన.. భారత ప్రధాన భూభాగంతో రామేశ్వరం దీప్వాన్ని కలుపుతుంది. బ్రిటీష్ కాలంలో నిర్మించిన వంతెనపై రైలు ప్రయాణించేందుకు 25 నుంచి 30 నిమిషాల సమయం పట్టగా.. సరికొత్తగా నిర్మించిన

...మిగతాది 2 లో







# అసెంబ్లీ స్థానాలను తక్షణమే పెంచాలి



**లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరించబోయే విధి విధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో పారదర్శకమైన సంప్రదింపులు జరపకుండా చేస్తున్న కసరత్తు పట్ల తెలంగాణ శాసనసభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో లోక్‌సభ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించడంతో పాటు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రస్తుత సరిహద్దులను మార్పు చేయాలని కోరుతూ సభా నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఆమోదించింది.**

- దద్దరిల్లిన తెలంగాణ అసెంబ్లీ

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరించబోయే విధి విధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో పారదర్శకమైన సంప్రదింపులు జరపకుండా చేస్తున్న కసరత్తు పట్ల తెలంగాణ శాసనసభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో లోక్‌సభ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించడంతో పాటు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రస్తుత సరిహద్దులను మార్పు చేయాలని కోరుతూ సభా నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఆమోదించింది.

నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన కసరత్తు పారదర్శకంగా ఉండాలని,

...మిగతాది 2 లో



# కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క

**జయభేరి, హైదరాబాద్ మార్చి 27:** 2023, 24 ఆర్థిక ఏడాదికి సంబంధించిన ఫైనాన్స్ అకౌంట్స్, అప్రాప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదికను (CAG Report) ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు.

ఇందులో 202324 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా పేర్కొన్నారు. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని తెలిపారు. జీఎస్డీపీలో వ్యయం అంచనా 15 శాతంగా పేర్కొన్నారు. ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చయిందని తెలిపారు. ప్రభుత్వం అదనంగా రూ.1,11,477 కోట్లు ఖర్చు చేసిందన్నారు. వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ ద్వారా ప్రభుత్వం రూ.10,156 కోట్లు తీసుకున్నదని, రూ.35,425 కోట్ల ఓవర్ డ్రాఫ్ట్‌ను 145 రోజుల పాటు వాడుకున్నదని తెలిపారు.

కాగ్ నివేదికలో ఇంకా ఏముందంటే..

202324లో వడ్డీల చెల్లింపుల కోసం రూ.24,347 కోట్ల వ్యయం

వేతనాలకు రూ.26,981 కోట్లు ఖర్చు

ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.83 శాతం నిధులు

202324లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్ల మొత్తం రూ.9934 కోట్లు

రెవెన్యూ రాబడుల్లో 45 శాతం వేతనాలు, వడ్డీ చెల్లింపులు, పింఛన్లకే ఖర్చు

రెవెన్యూ మిగులు రూ.779 కోట్లు, రెవెన్యూ లోటు రూ.49,977 కోట్లు, జీఎస్డీపీలో రెవెన్యూ లోటు శాతం 3.33

202324 ఆర్థిక ఏడాది ముగిసే వరకు రుణాల మొత్తం 4,03,664 కోట్లు

202324 ముగిసే నాటికి జీఎస్డీపీలో అప్పులు 27 శాతం

202324 వరకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీల మొత్తం రూ.2,20,607 కోట్లు

202324లో మూలధనం కింద రూ.43,918 కోట్ల ఖర్చు

స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన నిధులు రూ.76,773 కోట్లు

స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన నిధుల్లో 11 శాతం పెరుగుదల



## జమిలీకి జై కొట్టేస్తున్నారు

2 లో

## పడకేసిన రియల్ ఎస్టేట్

2 లో

# కొత్త కార్డుల జారీలో గందరగోళం



- పేర్లు చేర్చాలని అప్లయ్ చేస్కుంటే.. పిల్లల పేరుపై రేషన్ కార్డులు..!!

**జయభేరి, హైదరాబాద్, మార్చి 27:** కొత్త రేషన్ కార్డుల జారీలో గందరగోళం నెలకొంది. దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి ఇప్పటికీ రేషన్ కార్డులకు అప్రూవల్స్ రాలేదు.మరోవైపు ఐదేండ్లలోపు చిన్నారుల పేరిట కొత్త రేషన్ కార్డులు మంజూరవుతున్నాయి. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో తమ పిల్లల పేర్లను చేర్చాలని పేరెంట్స్ దరఖాస్తు చేసుకుంటే, అధికారుల తప్పిదంతో నేరుగా పిల్లల పేర్లతోనే కొత్త కార్డులు అప్రూవల్ అవుతున్నాయి. అంతేకాకుండా ఈ నెల వారికి రేషన్ కోటా కూడా మంజూరైంది. కొత్త కార్డుల పంపిణీ ఇంకా మొదలు కానప్పటికీ ఆన్లైన్లో అప్రూవల్స్ ఇస్తూ అప్డేట్ చేస్తున్నారు. ఈ క్రమంలో వివిధ గ్రామాల్లో ఇలా వందలాది మంది పిల్లలకు రేషన్ కార్డులు మంజూరైనట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. మరోవైపు కొత్తగా పెండ్లయి, రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న

...మిగతాది 2 లో

# అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహారం అందిస్తాం

- పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలేలోపే పునరావాసం పూర్తి
- 2027 నవంబర్ నాటికి పునరావాసం... డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- రూ. 829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది
- మాది మాయ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు..
- గత ప్రభుత్వంలో మిమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు
- పోలవరం నిర్వాసితులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్న నిర్వాసితులు




**జయభేరి, పోలవరం, మార్చి 27 :** 'పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం. ఆ తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. 2014లో మేము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదు. కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## వంతెనను నిర్మించిన రైల్వేశాఖ

వంతెనపై కేవలం ఐదు నిమిషాల్లోనే దూసుకెళ్లనున్నది.ఆసియాలోనే తొలిసారిగా వర్టికల్ లిఫ్ట్‌ను వంతెనను రైల్వేశాఖ నిర్మించింది. పాత పంబన్ బ్రిడ్జి స్థానంలో అందుబాటులోకి రానున్నది. పాత వంతెన 1914లో నిర్మించారు. ఈ వంతెన తప్పు పట్టి శిథిలావస్థకు చేరడంతో 2022లో మూసివేశారు. రైలు వికాస్ నిగమ్ లిమిటెడ్ (RVNL) రూ.535 కోట్ల వ్యయంతో నిర్మించింది. గతేడాది నవంబర్‌లో రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే వంతెన పూర్తయ్యిందని.. త్వరలోనే అందుబాటులోకి రానుందంటూ సమాచారం అందించారు. 1914లో నిర్మించిన పంబన్ వంతెన 104 సంవత్సరాలు రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించిందని.. తుప్పుపట్టడం కారణంగా రాకపోకలు నిలిచిపోయాయన్నారు. దాని సమీపంలోనే కొత్త పంబన్ వంతెనను నిర్మించామన్నారు. వేగంతో పాటు సరికొత్త టెక్నాలజీని వినియోగించి వంతెనను నిర్మించామన్నారు.కొత్తగా నిర్మించిన వంతెనపై ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి. రైల్వే సేఫ్టీ కమిషనర్ వంతెనపై 75 కిలోమీటర్ల వేగంతో రైలు వెళ్లేందుకు అనుమతి ఇచ్చిందని ఆర్‌వీఎన్ఎల్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. కొత్త వంతెనకు తుప్పు సమస్య రాకుండా మూడు పొరల పాలీసిలోక్సేన్ పెయింట్ వేశారు. దాంతో దాదాపు 58 సంవత్సరాల వరకు తుప్పు ముప్పు ఉండదు. చిన్న చిన్న మరమ్మతులు చేస్తే వందేళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సముద్రంలో వేసిన దిమ్మెలకు ఇబ్బంది కలుగకుండా కేసింగ్ విధానంలో ఐరన్ చట్రాలతో కాంక్రీట్ వేశారు. వర్టికల్ లిఫ్ట్ బ్రిడ్జిలో ఒక బోల్టును వాడకపోడం విశేషం. వెల్డింగ్‌తోనే నే జోడించారు. వంతెన మొత్తాన్ని స్కాడా సెన్సర్లతో లింక్ చేయగా.. గంటకు 58 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తే స్కాడా సెన్సార్లు ఆటోమేటిక్‌గా వంతెనను మూసివేస్తాయి. మత్స్యకారుల పడవలు, నేవీ, పోర్టుల నుంచి వచ్చే ఓడలు వంతెనను దాటాల్సి వచ్చిన సమయంలో సిబ్బంది దిమ్మెల వద్ద ఏర్పాటు చేసిన గదుల్లోకి వెళ్లి రిమోట్ ద్వారా వంతెన లిఫ్ట్‌ని ఆపరేట్ చేస్తుంటారు.

## అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహారం..

మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించాం. వీలైనంత వరకు మీకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లాం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేశాం. 201419 మధ్య మా ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని ప్రతిపక్షంలో ఉన్న జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నాడు...ఇచ్చాడా.? ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు రూపాయి కూడా ఇచ్చింది లేదు. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదు. మళ్లీ రానున్న రోజుల్లో మీ దగ్గరకు వచ్చి అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్పి మీ వద్దకు వస్తారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టించారో చూశాం. 2019లో మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాంది. రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయింది. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారు. ఖర్చు పెట్టే ప్రతిపైసా మీకే చెందాలి. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదు. నేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశాను. 33 సార్లు ప్రాజెక్టును సందర్శించాను. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తాం. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తాం... ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ.2,500 కోట్ల ఆదాయం వచ్చేది. మీరు ధైర్యంగా ఉండండి. ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం. మంచిని మంచిగా చెప్తే మరింత మంచి జరుగుతుంది. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుంది. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయ మాటలు చెప్పేవారు అస్సలు లేరు. చేసే పని మాత్రమే చెప్పి చేసి చూపిస్తాం. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన కూటమి ప్రభుత్వం అందిస్తోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## అసెంబ్లీ స్థానాలను తక్షణమే పెంచాలి

అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపాలని తీర్మానంలో కోరారు. పునర్విభజనకు ప్రాతిపదిక విషయంలో రాష్ట్రాలతో సంప్రదింపులు జరపకపోవడం, ప్రస్తుత కసరత్తు వల్ల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల నష్టం వాటిల్లుతుంది. తీర్మానాన్ని ముఖ్యమంత్రి సభలో ప్రవేశ పెడుతూ.. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరించబోయే విధివిధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో పారదర్శకమైన సంప్రదింపులు లేకుండాజరుగుతున్న కసరత్తుపై ఈ సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాలతో విస్తృతమైన సంప్రదింపుల తర్వాత పునర్విభజన కసరత్తును పారదర్శకంగా చేపట్టాలని సభ కోరుతోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు పునర్విభజన శాపంగా మారకూడదు. జాతీయ జనాభా స్థిరీకరణ ఉద్దేశ్యంతో చేపట్టిన 42, 84, 87వ రాజ్యాంగ సవరణల లక్ష్యాలు ఇంకా నెరవేరలేదనే చెప్పుకోవాలి. జనాభా నియంత్రణ అమలు చేయటం ద్వారా జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదు. అందుకే, నియోజకవర్గాల పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు. పార్లమెంట్ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించాలి. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ఇప్పుడున్న నియోజకవర్గాల సరిహద్దుల మార్పులు చేర్పులు చేయాలి. తాజా జనాభా లెక్కలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి. అంతే కాకుండా, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, తాజా జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లో నిర్దేశించిన మేరకు ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలను 153 వరకు తక్షణమే పెంచాలని ఈ సభ తీర్మానిస్తుంది. పునర్విభజన కోసం గతంలో అనుసరించిన విధానాలను సభలో వివరించారు. జనాభా ప్రాతిపదికన పుర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల నుంచి ఉన్న ప్రాతినిధ్యం 24 శాతం మేరకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలను 153కు పెంచాలని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఆ చట్టంలో పేర్కొన్న విధంగా పునర్విభజన చేపట్టకపోవడాన్ని సభ ముందు వివరించారు. జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన చేసిన తీరు, సిక్కింలో జరిగిన ప్రక్రియను తెలిపారు.

## కొత్త కార్డుల జారీలో గందరగోళం

వారికి మాత్రం రేషన్ కార్డులు ఇంకా రాలేదు. దరఖాస్తు చేసుకున్న వారి పేరు గతంలో ఎక్కడా, ఏ రేషన్ కార్డులో ఉండకూడదనే నిబంధనే ఇందుకు కారణం. ముందుగా పాత కార్డులో పేరు తొలగించుకుని, కొత్తగా అప్లై చేసుకున్న వారికి మాత్రమే కొత్త కార్డులు ఇస్తున్నారు. పాత కార్డుల్లో పేరు ఉన్నవారిని పక్కనపెట్టారు. ఈ విషయం తెలియని దరఖాస్తుదారులు తమకు కార్డులు రాలేదంటూ గగ్గోలు పెడుతున్నారు. దీనిపై అధికారులు గ్రామాల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కొన్ని రోజులుగా నిరంతర ప్రక్రియగా అప్లికేషన్లు స్వీకరిస్తోంది. ఫలితంగా అర్హత ఉన్నప్పటికీ స్కీములకు దూరమవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసాతో పాటు ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి కూడా రేషన్ కార్డు తప్పనిసరి. ఇప్పటికే నాలుగైదుసార్లు రేషన్కార్డులు ఇవ్వనున్నట్టు ప్రచారం జరిగినా.. ఇంతవరకు పంపిణీ ప్రారంభించలేదు. రేషన్కార్డులు ఎలా ఉండాలనే దానిపైనా అధికారుల్లో స్పష్టత లేదు. ఒకసారి ఏటీఎం కార్డు సైజు అని, ఇంకోసారి పోస్టు కార్డు సైజు అని, క్యూఆర్ కోడ్‌తో ఉంటుందని, స్మార్ట్కార్డు మాదిరి చిప్‌తో ఇస్తామని రకరకాలుగా చెబుతుండటంతో జనం గందరగోళానికి గురవుతున్నారు.

**ఇప్పటికే నాలుగు సార్లు అప్లికేషన్లు..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకున్నారు. ఈ ఏడాది జనవరి 16 నుంచి 20 మధ్య గ్రామసభల్లో మరోసారి అప్లికేషన్లు స్వీకరించారు. కులగణన సర్వేలోనూ రేషన్కార్డులు లేని వారి వివరాలు సేకరించారు. మీ సేవ కేంద్రాల్లోనూ రేషన్కార్డుల కోసం నిరంతరం అప్లికేషన్లు తీసుకునే వెసులుబాటు కల్పించారు. ఇప్పటి వరకు కొత్త రేషన్కార్డులు, కుటుంబ సభ్యుల యాడింగ్, తొలగింపు కోసం 30 లక్షలకు పైగా అప్లికేషన్లు వచ్చాయని అధికార వర్గాలు వెల్లడించాయి.

# జమిలీకి జై కొట్టేస్తున్నారు...

**బిజెపి సొంతంగానే మ్యాజిక్ ఫిగర్ దాటుతుందని అంతా అంచనా వేశారు. కానీ జనాలు అవకాశం ఇవ్వలేదు. మ్యాజిక్ ఫిగర్ కు 40 సీట్లు దూరంగా బిజెపి ఉండిపోయింది. అటువంటి సమయంలోనే తెలుగుదేశం పార్టీతోపాటు నితీష్ పార్టీ అండగా నిలిచింది. అప్పుడే జమిలీ ఎన్నికల ఆలోచనకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.**




**129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్‌సభ తొలి సిటింగ్ డేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలు కూడా లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్‌సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది.**

దేశంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది భారతీయ జనతా పార్టీ. 2014, 2019, 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టింది. అటు చాలా రాష్ట్రాల్లో సైతం రాగలిగింది. ఇంకొన్ని రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో కలిసి అధికారాన్ని పంచుకుంటుంది. ఎలా చూసినా బిజెపి బలమైన శక్తిగా ఉంది. అందుకే ఈ శక్తిని పదిలపరుచుకునేందుకు బిజెపి సరికొత్త ప్రయోగం 'జమిలి' వైపు అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ మాట చాలా రోజులుగా వినిపిస్తోంది. తెర వెనుక కార్యాచరణ జరుగుతోంది. అయితే తాజా పరిస్థితులను చూస్తుంటే మాత్రం బిజెపి జమిలి వైపేనని తేలిపోతోంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ఆశించిన ఫలితాలు రాలేదు. బిజెపి సొంతంగానే మ్యాజిక్ ఫిగర్ దాటుతుందని అంతా అంచనా వేశారు. కానీ జనాలు అవకాశం ఇవ్వలేదు. మ్యాజిక్ ఫిగర్ కు 40 సీట్లు దూరంగా బిజెపి ఉండిపోయింది. అటువంటి సమయంలోనే తెలుగుదేశం పార్టీతోపాటు నితీష్ పార్టీ అండగా నిలిచింది. అప్పుడే జమిలీ ఎన్నికల ఆలోచనకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. జమ్మూ కాశ్మీర్ తో పాటు ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురయ్యేసరికి జమిలి అంశం పక్కన పెట్టింది బిజెపి. తర్వాత మహారాష్ట్ర, 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రావడంతో జమిలిపై కదలిక వచ్చింది. వచ్చే ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని బిజెపి భావిస్తోంది. తద్వారా కాంగ్రెస్ పార్టీకి ఉన్న రికార్డులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇప్పుడు బిజెపి పరిస్థితి బాగుంది. ఆ పార్టీపై పాజిటివ్ ప్రచారం ఉంది. అందుకే ఇటువంటి సమయంలో జమిలి ఎన్నికల ద్వారా అనుకున్నది సాధించాలని చూస్తోంది. ఇప్పటికే జమిలి బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. ఆరు నెలల పాటు అధ్యయనం కూడా ముగిసింది. బిజెపి పాలిత రాష్ట్రాలే ఇప్పుడు ఎక్కువగా ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో బలమైన మిత్రపక్షాలు కూడా కొనసాగుతున్నాయి. అందుకే జమిలీపై ఏకాభిప్రాయానికి వచ్చి.. ముందస్తు ఎన్నికలకు సిద్ధపడుతోంది బీజేపీ. మరి కాషాయ దళం ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి. ప్రస్తుతం కేంద్రంలో పాలుపంచుకుంటున్న కీలక నేత చంద్రబాబు సైతం జమిలి కి జై కొట్టారు. అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగితే ఖర్చు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. ఇది దేశానికి అవసరం కూడా అన్నారు. అయితే బిల్లు ప్రకారం, దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే అవకాశముంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్‌సభ తొలి సిటింగ్ డేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలు కూడా లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్‌సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది. ఉదాహరణకు 2029 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం ఏర్పడే 19వ లోక్‌సభ మొదటి సిటింగ్ తేదీని రాష్ట్రపతి జూన్ 1గా నిర్ధరిస్తే ఆ తర్వాత ఏర్పడే అసెంబ్లీలన్నీ ఆ లోక్‌సభతోపాటే ముగుస్తాయి. దీనివల్ల ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. 2004 నుంచి కూడా వాటి ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతున్నందున 2029, 2034లోనూ అదే విధానం కొనసాగుతుంది. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు తదుపరి అసెంబ్లీ ఎన్నిక 2028 నవంబరు డిసెంబరులో జరిగి 2033 నవంబరు వరకూ మనుగడలో ఉంటాయి. 2029లో ఏర్పడే 19వ లోక్‌సభ కాలపరిమితి 2034 మేలో ముగియనున్నందున 2033లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు, 2034 లోక్‌సభ ఎన్నికలకు మధ్య ఏర్పడే 6 నెలల వ్యవధికి రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. 2028 మే, జూన్ నెలల్లో జరిగే కర్ణాటక, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ లాంటి రాష్ట్రాల అసెంబ్లీలు 2033 మే, జూన్‌లలో ముగుస్తాయి. 2034తో జరిగే లోక్‌సభ ఎన్నికలతో వీటికి ఏడాది వ్యవధి ఉంటుంది కాబట్టి ఆ ఏడాదికే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా లేదంటే వాటికీ రాష్ట్రపతి పాలన అమలు చేస్తారా అన్నది చూడాలి. మిగిలిన రాష్ట్రాల్లోనూ ముందూ వెనుకా ఎన్నికలు ఉండటంతో ఏం చేస్తారన్నది వేచి చూడాలి. మరోవైపు బీహార్ లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. అక్కడ ఎన్డిఏ భాగస్వామ్య పక్షం అధికారంలో ఉంది. ఆ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జమిలి జరిగితే తప్పకుండా సీఎం నితీష్ కుమార్ ఆహ్వానిస్తారు. అయితే ఈ విషయంలో పక్కా ఆలోచనతో అడుగులు వేస్తోంది భారతీయ జనతా పార్టీ. జమిలి ద్వారా సరికొత్త రికార్డులను క్రియేట్ చేయాలని చూస్తోంది.



# పడకేసిన రియల్ ఎస్టేట్

✍ **జయభేరి, హైదరాబాద్, మార్చి 27:**

మనదేశంలో స్థిరాస్తి వ్యాపారంలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, నాగ్ పూర్, లక్నో వంటి నగరాలు ముందు వరుసలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో భారీగా స్థిరాస్తి వ్యాపారం జరుగుతూ ఉంటుంది. దేశం మొత్తంలో ఇక్కడే ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉంటుంది. అయితే ఈ నగరాలలో ముంబై తరహాలో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతూ ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం.. హైదరాబాదులో బహుళ కంపెనీలు ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా అంచనాలకు మించి ఎదుగుతోంది. ఇదే సమయంలో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో అనేక కాలనీలు నీట మునిగిపోతున్నాయి. రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. భూములకు ధర విపరీతంగా పెరగడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు మొత్తం కబ్జాకు గురయ్యాయి. నాలాలు నామరూపాలను కోల్పోయాయి. దీంతో హైదరాబాద్ నగరంలో వర్షాలు వస్తే చాలు కాలనీలకు కాలనీలు నీట మునిగిపోతున్నాయి. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. అంతేకాదు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పారిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావించింది. దీనికి భారీగా నిధులు కేటాయించింది. హైడ్రా ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంది. ఇందులో కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ.. హైడ్రా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. కొన్ని విషయాలలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలకు కారణమవుతున్నప్పటికీ.. ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హైడ్రాకు ఇంకా మరిన్ని అధికారాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది. హైడ్రా వల్ల హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని.. ఇప్పట్లో పుంజుకునే అవకాశం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇలాంటి ఆరోపణలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మాత్రమే చేశాయి. అయితే తొలిసారిగా

**హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పట్లో తిరిగి లేచే అవకాశం లేదు. మూసి ప్రక్షాళనను విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానిని ఎప్పుడు బాగు చేస్తారో తెలియదు. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా తగ్గిపోయింది.**

ఎంఐఎం కూడా ఈ పల్లవి అందుకుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ వేదికగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. " హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. దీనివల్ల ఆక్రమణలు తొలగింపు మాట ఏమిటో గాని.. హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పట్లో తిరిగి లేచే అవకాశం లేదు. మూసి ప్రక్షాళనను విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానిని ఎప్పుడు బాగు చేస్తారో తెలియదు. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా తగ్గిపోయింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రానే. పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం పూర్తిగా తగ్గుతుంది. అప్పుడు పథకాలకు.. ఇతర వాటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రభుత్వానికి తెలియాలని" అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. అయితే అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. అయితే అసదుద్దీన్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఫాతిమా కాలేజీని చెరువులో నిర్మించారని.. దానిని పడగొట్టేందుకు హైడ్రా ప్రయత్నిస్తుండగా.. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరం వరకే ఫాతిమా కాలేజీకి అనుమతి ఇవ్వడం.. తదుపరి విద్యా సంవత్సరంలో దానిని పడగొడతారని తెలుస్తోంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.. మార్కెట్ ఏం లేదు...

# రంగోత్సవ్ సెలబ్రేషన్ లో.. జిడిఆర్ హై స్కూల్

- ప్రతిభ కనబర్చిన ఏడుగురు విద్యార్థులు
- ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ లో విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేత
- జిడిఆర్ హై స్కూల్ ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, మర్చి 27 :**




సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో జిడిఆర్ హై స్కూల్ లో ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేశారు. జిడిఆర్ హైస్కూల్ వ్యవస్థాపకులు నరసింహారెడ్డి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ట్ టీచర్స్ మాధవి, సావిత మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 3న రంగోత్సవ కాంపిటీషన్ లో 69 మంది విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ఎంచుకున్న కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కాలేజ్ మేకింగ్, కార్టూన్ మేకింగ్, తంబు ప్రింటింగ్, టాటో మేకింగ్, స్కెచ్చింగ్, కారికేచర్. ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ వారు నిర్వహించారని అన్నారు. విద్యార్థులు వేసిన వేసిన ప్రతిభను గుర్తించి జిడిఆర్ స్కూల్ నుండి 69 విద్యార్థుల్లో బెస్ట్ 7 విద్యార్థులు గెలుపొందారు. వారిలో 8 వ తరగతి తవుడ అక్షర శ్రీ హ్యాండ్ రైటింగ్ లో ట్రోఫీ విత్ ల్యాప్ టాప్ ఫస్ట్ ప్రైజ్, 1 వ తరగతి గూడూరి రుత్విక్ కలర్ కాంపిటీషన్ లో ట్రోఫీ విత్ మల్టీ కలర్స్ ఎల్సిడి రైటింగ్ ప్యాడు సెకండ్ ప్రైజ్, 6వ తరగతి కే. మనోజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్‌టెండ్ స్మార్ట్ వాచ్ త్రాడ్, 2వ తరగతి ఏ. వరుణ్ తేజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్‌టెండ్ స్మార్ట్ వాచ్ ఫోర్త్, యూకేజీ యు. నోమిక ట్రోఫీ విత్ జి శపెడ్ ఎల్ఈడి ల్యాంప్ ఫిఫ్త్, 4వ తరగతి ఎన్. శ్రీహన్ ది ఎసెన్ట్రిక్ పెర్ఫార్మర్ అవార్డ్ పోర్టబుల్ బ్లూటూత్ స్పీకర్ సిక్స్త్ ప్రైజ్ వీరందరూ కలర్ కాంపిటీషన్లో, 8వ తరగతి బి ప్రసన్న స్కెచ్చింగ్ లో ద క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డ్స్ తో పాటు హెచ్ డి డిజిటల్ కెమెరా విత్ మెడల్ అందుకున్నారు.

మిగతా విద్యార్థులకు స్పెక్టాకులర్ పెర్ఫార్మర్ అవార్డ్ అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగున్న ప్రతిభను బయటికి తీయడానికి ఇది చక్కటి వేదిక అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ పాఠశాల యజమాన్యానికి, టీచర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగున్న ప్రతిభ కళా నైపుణ్యాలను గుర్తించి వారినీ ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఇలాంటివి చాలా ఉపయోగపడి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



## వడ్డెర గూడెంలో ఘనంగా ఈదమ్మ బోనాలు

- అమ్మవారికి ఊరంతా బోనాలు సమర్పణ
- చల్లగా చూడాలని వేడుకున్న ప్రజలు

**జయభేరి, డిండి :**

డిండి మండలం వావిలికోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని (వడ్డెర గూడెం) గ్రామంలో ప్రతి ఏడాది కన్నుల పండగలా వడ్డెరలు భక్తి, శ్రద్ధలతో జరుపుకొనే ఈదమ్మ తల్లి బోనాల పండగ ఈ సంవత్సరం కూడా గురువారం ఘనంగా నిర్వహించారు. ఊరి మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో భారీ జనసందోహం నడుమ పిల్ల పాపలతో కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఊరంతా బేదాభి ప్రాయాలు లేకుండా ఏక తాటిపై ఈ పండగను జరుపుకోవడం విశేషం. చిరకాలం తమపై అమ్మవారి ఆశీస్సులు, చల్లని దీవెనలు ఉండాలని పాడి పంటలతో, అన్నివిధాల ప్రజలు బాగుండేలా ఆశీర్వదించాలని గ్రామ పెద్దలు ఈదమ్మా తల్లికి పూజలు నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ పెద్దలు వావిల్ కోల్ (వడ్డెర గూడెం) బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు, మాజీ ఎంపీటీసీ ఓర్సు అంజయ్య, బత్తుల శ్రీను, వెంకటయ్య, సర్పంచ్ వెంకటయ్య, తిరుపతయ్య, జగన్, వెంకటేశ్, వెంకటయ్య, గణేష్, లక్ష్మీనారాయణ, రాములు, సహదేవ్, రమేష్, బుచ్చయ్య, పెద్ద వెంకటయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు కేటాయించాలి

- రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జయభేరి, పరకాల, మార్చి 27:**

పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలం కొనాయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ కు పెండింగ్ నిధులను మంజూరు చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఎంఎల్ఏ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 2007 లో శంకుస్థాపన చేశారని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఇప్పటికే 95 శాతం వరకు పూర్తయ్యాయని అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పెండింగ్ లో ఉందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ను మే నెలలో ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం సాగు, తాగునీటిరంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## నివాళులు అర్పించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**జయభేరి, హసన్ పర్తి, మార్చి 27:**

హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్ మాతృమూర్తి బండి సారమ్మ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో సంగాల విక్టరీబాబు, జెట్టి శెంకర్, నరేష్, శ్యామ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోరుబోలి భాషకు రాజ్యాంగ గుర్తింపు

- తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన సందర్భంగా, లంబాడా సంఘాల తరపున లంబాడా ఎమ్మెల్యేలు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గోరు బోలి భాష లంబడాల సంపదని, ఈ భాషకు రాజ్యాంగ గుర్తింపు కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం లంబాడా భాషా మాట్లాడే ప్రజలకు, భావితరాలకు గొప్ప గౌరవని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భాష పరిరక్షణ కు, అభివృద్ధికి ఇది కీలకమైన ముందడుగని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈ తీర్మానానికి మద్దతు అందించడం భాషా హక్కుల పరిరక్షణలో ప్రాముఖ్యత వహిస్తున్నదని పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, గోరు బోలి భాషకు రాజ్యాంగ గుర్తింపు కల్పించాలని లంబాడా సంఘాల ప్రజాప్రతినిధులు, భాషా ప్రేమికుల తరుపున విజ్ఞప్తి చేశారు.



## గజ్వేల్ నుండి కరకపట్ల, బండ మైలారంకు బస్సులు వేయాలి

- సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

**జయభేరి, గజ్వేల్, మర్చి 27 :**

గజ్వేల్ పట్టణం నుండి కర్కపట్ల, వర్గల్ మీదుగా బండ మైలారం వరకు పారిశ్రామిక కేంద్రాలకు బస్సులు నడపాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మర్కుకు మండలంలోని కర్కపట్ల గ్రామం పరిధిలో పరిశ్రమలు ఉన్నాయని ఎర్రవల్లి మీదుగా కర్కపట్ల పారిశ్రామిక కేంద్రానికి బస్సు నడపాలని, వర్గల్ నూతన పారిశ్రామిక పార్క్ తో పాటు, సింగన్నగూడ, కొత్తూరు, బండ మైలారం, బండ తిమ్మాపూర్ పారిశ్రామిక పార్కులకు అనుసంధానంగా బస్సులను నడపాలని అన్నారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న ప్రజలకు ఉపాధి లేకుండ అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గజ్వేల్ పట్టణం, ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా పురుషులకు స్త్రీలకు పరిశ్రమంలో ఉపాధి పోయి వచ్చే విధంగా సమయపాలన అనుసరించి బస్సులు వేయాలని అన్నారు. ఆ గ్రామాల ప్రజలు నియోజకవర్గ కేంద్రానికి, ఆర్డీవో కార్యాలయంకు రావాలన్నా మూడు నాలుగు బస్సులు మారాల్సి వస్తుందని లేదా వ్యక్తిగత వాహనం ఉంటే తప్ప రాని పరిస్థితి ఉందని అన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం, పరిశ్రమలో ప్రజల ఉపాధికి బస్సులో సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు రవాణ సదుపాయం లేక పురుషులు, మహిళలు కంపెనీలకు వెళ్ళని పరిస్థితి ఉందని మూడుపూటల్లో రెండు బస్సులు చొప్పున వేయాలని రవాణా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఎంపీ జన్మదినం సందర్భంగా టాలెంట్ టెస్ట్ పరీక్షలు



**జయభేరి, గజ్వేల్, మర్చి 27 :**

మెదక్ పార్లమెంటు సభ్యులు మదవనేని రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా మండల స్థాయి లో నిర్వహించిన టాలేంట్ టేస్ట్ పరీక్షలు బిజెపి ఎంఆర్ఆర్ యువసెన అధ్వర్యంలో బంగ్లా వెంకటపుర్ గ్రామ ZPHS పాఠశాలలో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి కుమ్మరి ప్రవళిక , ద్వితీయ బహుమతి కుమ్మరి శ్రీజ, బహుమతులను మెదక్ ఎంపీ శ్రీ మదవనేని రఘునందన్ రావు, ఆదేశాల మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ రావు సమక్షంలో బిజెపి మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అందజెశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు , విజయ మాదవి ,బిజెపి కుకునురుపల్లి, మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి,మణే శ్రీనివాస్, గజ్వేల్ మండల నాయకులు పంజాల కూమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కర్ణల శ్రీనివాస్, నరసింహ రెడ్డి,సాలురి శ్రీనివాస్,సాలురి సాయిరాం , అనిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం సభ్యులు

**జయభేరి, గజ్వేల్, మర్చి 27 :**



గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గురువారం కాయకల్ప పీర్ అసెస్మెంట్ నిర్వహించారు. హైదరాబాద్ గోల్కొండ ప్రభుత్వ దవాఖాన వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాయకల్ప బృందం గజ్వేల్ దవాఖానను పరీక్షించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. కాయకల్ప సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, పద్మావతి, విజేత, పాతిమ, మేరీ సుష్మిత, మనోజ్, లు దవాఖానలోని వివిధ వార్డులు ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, స్వచ్ఛత నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో దవాఖానను క్షుణ్ణంగా పరిశీలించి గ్రేడింగ్ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. అనంతరం వారు ఆసుపత్రి నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. జయ శ్రీ, ఆర్ఎంవో డాక్టర్ రాము, డ్యూటీ డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ ప్రతిమ, శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, స్వరూప రాణి, శ్రీనివాస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్, కాయకల్ప బృందం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నెలలు గడుస్తున్నా రాని ఫలితాలు

**దేవరకొండ :**



నెలలు గడుస్తున్నా రాని ఫలితాలు ఆలస్యమవుతున్న వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ రకాల ఉద్యోగాలకు సంబంధించి నిర్వహించిన పరీక్షా ఫలితాలు ఒక్కో రకం ఉద్యోగానికి నలభై వేలకు పైగా పరీక్ష రాసిన అభ్యర్థులు ఫలితాల కోసం లక్షకు పైగా అభ్యర్థుల ఎదురు చూపులు.... ముందు నిర్వహించిన ఫలితాలు ఇవ్వకుండా మేలో మరికొన్ని ఉద్యోగాల రిక్రూట్మెంట్ ఉంటుంది అంటూ అసెంబ్లీలో ఆరోగ్య శాఖామంత్రి అనడంతో గందరగోళంలో పరీక్ష రాసిన అభ్యర్థులు వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ రకాల ఉద్యోగాలకుల్యాబ్ టెక్నీషియన్,ఫార్మసిస్ట్,నర్సింగ్ ఆఫీసర్ మరియు ఎఎన్ఎం ఉద్యోగాలకు సంబంధించి ఎం.హెచ్.ఎస్.ఆర్.బి బోర్డు ఆధ్వర్యంలో గత సంవత్సరం నవంబర్ లో పరీక్షలు నిర్వహించినప్పటికీ ఫలితాలు ఇప్పటివరకు విడుదల చేయలేదు. నామ మాత్రంగా ల్యాబ్ టెక్నీషియన్ ఫలితాలను మాత్రం విడుదల చేసి ఊరుకున్నారు. ఫలితాలు ఇవ్వకుండా నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తూ,వారి సహనాన్ని పరీక్షిస్తున్నారంటూ పరీక్ష రాసిన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎం.హెచ్.ఎస్.ఆర్.బి కు ఫోన్ చేస్తే చేసిన ప్రతీసారీ వారం,పది రోజులంటున్నారని,అంతేకాక ప్రభుత్వం నుండి అప్రూవల్ రాలేదని,అందుకే ఆలస్యమవుతుందని,అప్రూవల్ వస్తేనే ఫలితాలు విడుదల చేయడం జరుగుతుందని,చెప్పారని అభ్యర్థులు తెలియజేస్తున్నారు.

## పచ్చదనం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలి

- లాల్ గడి మలక్ పేట గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన విద్యార్థులు
- ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ అధికారి శోభారాణి

**జయభేరి, మర్చి 27:**




లాల్ గడి మలక్ పేట గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో మరియు అంగన్వాడీ కేంద్రంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రగతి మహా విద్యాలయం ప్రిన్సిపల్ మాధవీ లత, ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ అధికారి డాక్టర్ బి. శోభారాణి మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు గాను మొక్కలు నాటాలని సూచించారు.

మొక్కలు నాటడం వలన వాతావరణంలో మార్పులు వస్తాయని. వర్షాలు విస్తారంగా కురుస్తాయని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరినాక్షి, నవిత బన్మాకర్, అంగన్వాడి టీచర్ పుష్ప, రాజమణి తదితరులు పాల్గొన్నారు.



# రాబిన్ హుడ్ ట్విట్టర్ రివ్యూ.. నితిన్ ఈసారైనా హిట్ కొట్టాడా..?

యంగ్ హీరో నితిన్ హిట్ కోసం చాలా కాలంగా ప్రయత్ని స్తున్నాడు. వరుసగా సినిమాలు చేస్తున్నా కూడా సరైన హిట్ అందుకోలేకపోతున్నాడు. భీష్మ సినిమా తర్వాత నితిన్ ఆ రేంజ్ హిట్ అందుకోలేకపోయాడు. కాగా ఇప్పుడు నితిన్ రాబిన్ హుడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేశాడు. నేడు ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్ తో పాటు డేవిడ్ వార్నర్ కూడా నటిస్తున్నారు. కాగా ఈ సినిమా ప్రీమియర్స్ ఇప్పటికే పడటంతో సినిమా రివ్యూను ట్విట్టర్ లో పోస్ట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉందో తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలుపుతున్నారు. గతంలో నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్ లో భీష్మ సినిమా తెరకెక్కిన విషయం తెలిసిందే.. ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ కలిసి థియేటర్స్ లో మరోసారి నవ్వులు పూయించారని అంటున్నారు అభిమానులు. నితిన్ బ్లాక్ బస్టర్ కొట్టాడని , నితిన్, రాజేంద్రప్రసాద్, వెన్నెలకిషోర్ కాంబోలో వచ్చే కామెడీ సినిమా మాత్రం బాగా నవ్విస్తాయని చెబుతోన్నారు, కామెడీ అదిరిపోయిందని కామెంట్స్ చేస్తున్నారు.

# డిప్రెషన్‌లోకి దేవర బ్యూటీ..

సాధారణంగా సోషల్ మీడియాలో సినీతారలపై వ్యక్తిగత జీవితాల గురించి ఏదోక న్యూస్ వైరలవుతుంటుంది. లవ్, బ్రేకప్, పెళ్లి గురించి పలు విషయాలు నెట్టింట చక్కర్లు కొడుతుంటాయి. ఇక కొన్నిసార్లు స్టార్స్ లుక్స్, ఫిట్నెస్ పై అనేక విమర్శలు వస్తుంటాయి. ముఖ్యంగా హీరోయిన్స్ విషయంలో ట్రోల్స్ ఎక్కువగా వస్తుంటాయి. అయితే కొందరు ఈ నెగిటివిటీని పక్కన పెట్టేసి తమ పని తాము చేసుకుంటారు. మరికొందరు మాత్రం తమదైన స్టైల్లో ట్రోలింగ్ పై స్పందిస్తుంటారు. కానీ ఓ ముద్దుగుమ్మ మాత్రం తనను బాడీ షేమింగ్ చేయడంతో డిప్రెషన్ లోకి వెళ్లిపోయింది. ఆమె మరెవరో కాదు.. ఇటీవల దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన మరాఠీ బ్యూటీ శ్రుతి మరాఠే. అందం, అభినయంతో అడియన్స్ హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. శ్రుతి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ఆమె అనేక ఫోటోలు, వీడియోలను పంచుకోవడం ద్వారా తన అభిమానులతో కనెక్ట్ అవుతుంది. శ్రుతి మరాఠే తన బరువు కారణంగా తరచుగా ట్రోలింగ్ ఎదుర్కొన్నట్లు ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. దీంతో తాను మానసికంగా ఒత్తిడికి గురయ్యాన ని.. చాలా సంవత్సరాలుగా ప్రజలు తన బరువు గురించి మాట్లాడుతున్నా రని.. దీనివల తనకు చాలా మానసిక క్షోభ కలిగిందని.. దీంతో తనలో కొన్ని మార్పులు చేసుకున్నట్లు తెలిపింది. శ్రుతి స్పందిస్తూ "జనాలు మీ శరీరాన్ని నిరంతరం విమర్శిస్తారు. ఒకప్పుడు 'నువ్వు చాలా లావుగా ఉన్నావు' అని అనేవారు, అది నన్ను ఒత్తిడికి గురిచేసింది. కానీ ఇప్పుడు 'నువ్వు ఎంత సన్నగా మారిపోయావు' అని అంటున్నప్పుడు నవ్వొస్తుంది. ఎందుకంటే గత 1520 సంవత్సరాలుగా ఇవే మాటలు వింటున్నాను. మీరు లోపల ఎలా భావిస్తున్నారో, మీకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆలోచించకుండా ప్రజలు మీ శరీరం మాట్లాడుతూనే ఉంటారు. అది మీ మానసిక ఆరోగ్యంపై పెద్ద ప్రభావాన్ని చూపిస్తుంది. కానీ ఇప్పుడు నేను ఆ విమర్శలను అసలు పట్టించుకోను. మీరు మిమ్మల్ని ప్రేమించండి. మీపై మీరు నమ్మకంగా ఉండండి" అంటూ చెప్పుకొచ్చింది.





# తస్సాదియ్యా.. నెట్టింట అందాల జోరు..

ప్రస్తుతం తెలుగు సినీరంగంలో సత్తా చాటుతున్న తెలుగమ్మాయిలలో కామాక్షి భాస్కర్ల ఒకరు. నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటుంది. విభిన్నమైన కథలు.. వైవిధ్యమైన పాత్రలతో అలరిస్తుంది. తెలుగులో ఇప్పుడిప్పుడే చిన్న చిన్న సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులకు దగ్గరవుతుంది కామాక్షి భాస్కర్ల. ఇప్పుడు ఈ అమ్మడు మూడు వరుస సినిమాలతో బిజీగా ఉంది. అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న హారర్ థ్రిల్లర్ 12A రైల్వే కాలనీ చిత్రంలో నటిస్తుంది. అలాగే నవీన్ చంద్ర హీరోగా చేస్తోన్న లైట్ హార్టెడ్ చిత్రంలోనూ నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ పూర్తి కాగా.. త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. మరోవైపు పోలిమేరా మూడో భాగంలోనూ కనిపించనుంది. ఒకేసారి మూడు విభిన్నమైన సినిమాల్లో నటించడమే కాకుండా మూవీ వైవిధ్యమైన పాత్రలతో అడియన్స్ ముందుకు రావడం తనకు చాలా గర్వంగా ఉందని తెలిపింది. కామాక్షి చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేసి కొన్నాళ్లు వైద్యురాలిగా పనిచేసింది. ఆ తర్వాత హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో వైద్యురాలిగా సేవలు అందించింది. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టి చిన్న చిన్న చిత్రాల్లో అవకాశాలు అందుకుంది. పోలిమేరా సినిమాతో ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com